# కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు మరియు పనుల ప్రగతిపై జిల్లా అభివృద్ధి సమావేశం.




**మేకార్తి దినపత్రిక నవంబర్ 13**
**సిద్ధిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**
ఐడిఓసి లోని ప్రధాన సమావేశ మందిరంలో మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు అధ్యక్షతన కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు మరియు పనుల ప్రగతిపై జిల్లా అభివృద్ధి మరియు పర్యవేక్షణ(దిశా) సమావేశం ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపీ మాట్లాడుతూ, గత దిశా సమావేశానికి సంబంధించిన యాక్షన్ టేకెన్ రిపోర్ట్, గత ఎంపీల కాలంలో మంజూరైన నిధుల వివరాలు సమర్పించాలని, ఇప్పటికే 17వ లోకసభ పెండింగ్ బకాయిలు చెల్లించడం జరుగుతుందని, 16వ లోకసభ కు సంబంధించిన పెండింగ్ బిల్లుల వివరాలు సమర్పించినట్లయితే పార్లమెంట్లో మాట్లాడి వాటిని తీసుకువచ్చే ప్రయత్నం చేస్తానని తెలిపారు.దుబ్బాక నియోజక వర్గంలో 998 రెండు పడక గదుల ఇళ్లు కట్టి ఉన్నాయని, 600 మంది లబ్ధిదారుల ఇళ్లు మంజూరు చేయగా, మిగిలిన ఇళ్లలో ఉంటున్న వారిలో అర్హత ఉన్న వారిని లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని అన్నారు. జిల్లాకు మొత్తం 13276 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, 11201శాంక్షన్ ఇవ్వడం జరిగిందని, మొదటి విడతలో 10300 ఇళ్లకు నిర్మాణ స్థాయిలవారీగా నిధులు మంజూరయ్యాయని హౌసింగ్ అధికారులు తెలిపారు. పంచాయితీ రాజ్ శాఖలో 2025 ఆర్థిక సంవత్సరంలో 8 లక్షల చొప్పున 75 అంగన్వాడీ భవనాలు మంజూరు అయ్యాయనీ, సకాలంలో నిర్మాణ పనులను పూర్తి చేయాలని, అందులో స్థలం సమస్యలు ఉన్నవాటిని కలెక్టర్ పర్యవేక్షించి పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లాకు 37 గ్రామపంచాయితీ భవనాలు మంజూరు కాగా అందులో 18 గ్రౌండింగ్ అయ్యాయని అధికారులు తెలుపగా, జిల్లాలో 50 సంవత్సరాలు పూర్తయిన మరియు ఇంకా పూర్తిగా జిపి భవనాలు లేని గ్రామాల వివరాలను, పెండింగ్ ఎంపి లాండ్ వివరాలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎంపి లాండ్ నిధులతో ఎక్కడ పనులు మంజూరు అయ్యాయో వాటి వివరాలు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. 2019-20 నుండి మంజూరై పెండింగ్ లో ఉన్న లోకసభ పనులను వెంటనే పూర్తి చేయాలని, అదేవిధంగా ఇంకా పెండింగ్ లో ఉన్న పనుల పురోగతిపై దృష్టి సారించి త్వరితగతిన పూర్తి చేసేలాచూడాలని, పనులను పూర్తి చేయడంలో గుత్తేదారులు అలసత్వం వహించకుండా హెచ్చరించి పనులు పూర్తి చేసేలా చూడాలని యంపి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ స్కూల్లలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు అధికారులు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, జాతీయ రహదారుల విస్తరణ పనులను రైతులు, సాధారణ ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా తక్కువ ఖర్చుతో ఎక్కువ పనులు చేపట్టాలని, గోసాన్ పల్లి సబ్ స్టేషన్ పనులు త్వరితగతిన ప్రారంభించాలని, విద్యుత్ ఘాతంతో ప్రమాదాలకు గురైన బాధితులు, వారి కుటుంబాలకు సహకారం అందించాలని, మల్లన్నసాగర్ ద్వారా దుబ్బాక నియోజకవర్గంలోని చివరి గ్రామాల వరకు కాలువలు, చెరువుల ద్వారా నీళ్లు అందించాలని, పియం సూర్యఘర్ పథకం దుద్దెడ లో అమలు చేసే ప్రణాళికను త్వరగా చేయాలని, జిల్లాలోని చిన్న, వెనుకబడిన పంచాయితీలు, గ్రామాలను అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను గుర్తించి పరిష్కరించాలని, డ్రాగన్ ఫ్రూట్, అవకాడో లాంటి పంటలను సాగు చేస్తున్న రైతులను ప్రోత్సహించడంతో పాటుగా ములుగు గ్రామంలో వ్యవసాయ క్షేత్రాలను నిర్వహిస్తున్న యువ రైతులను అదర్శంగా చూపి మరికొంత మందిని ప్రోత్సహించాలని సూచించారు. అన్ని మండల కేంద్రాల్లో వార సంతలు నిర్వహించే ప్రాంతాల్లో కమ్యూనిటీ, పబ్లిక్ టూలెట్లను ఏర్పాటు చేయాలని, సందరం క్యాంపు కొరకు వచ్చే బాధితులను సహాయసహకారాలు అందించాలని సూచించారు. దూరప్రాంతాల నుంచి వచ్చే రైతుల ధాన్యం లోడును దించుకోవడంలో మిల్లర్లు రైతులను తరుగు పేరుతో ఇబ్బందులకు గురిచేస్తున్నారని దృష్టికి వచ్చిందని, ఎలాంటి చర్యలు పునరావృతం కాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రానికి బయటి రాష్ట్రాల నుంచి చేప పిల్లలను తెచ్చి మత్స్యకారులకు పంపిణీ చేయడం జరుగుతుందని, అలా కాకుండా స్థానికంగా చేప పిల్లల పెంపకం కేంద్రాల ఏర్పాటుకు స్థలాలను గుర్తించాలని, తద్వారా మత్స్యకారులకు నాణ్యమైన తెలంగాణ చేప పిల్లలను అందించగలమని తెలిపారు.ప్రైవేట్ ఆసుపత్రులపై గట్టి నిఘా పెట్టాలని, ప్రతి ఆసుపత్రిలో ఫైర్ సేఫ్టీ, పార్కింగ్ స్థలాలు లేకుండా నిర్వహిస్తున్నారని వాటిపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కచ్చితంగా ప్రతి ఆసుపత్రిలో రేట్ చార్టులు ఉండేలా చర్యలు తీసుకోవాలని, యంసీహెచ్ లపై పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. గజ్వేల్ ఆసుపత్రిలో పనిచేయని సిబ్బందికి వేతనాలు చెల్లిస్తున్నారని, వాటిని రికవరీ చేయాలని, రోగులకు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లాల్సిందిగా సూచిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటుగా అలాంటి వారెవరు ఆసుపత్రి ఆవరణలో లేకుండా కఠినంగా వ్యవహరించాలని, నూతన ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి గజ్వేల్ ఆసుపత్రి నిధుల వివరాలను అందించాలని ఆదేశించారు. లక్ష పైగా కార్మికులు ఉన్నచోట ఈఎస్ఐ ఆసుపత్రి మంజూరు చేస్తారని, వారి వివరాలను సమర్పిస్తే ఈఎస్ఐ ఆసుపత్రి కొరకు ప్రతిపాదనలు పంపిస్తానని తెలిపారు. ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం క్రింద లబ్ధి పొందిన లబ్ధిదారులతో సమావేశం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో చేనేత కార్మికుల కోసం అప్రెల్ పార్క్ కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. కాటన్ కొనుగోలులో తేమశాతం చూపుతూ రైతులను మిల్లర్లు ఇబ్బందులు గురిచేయకుండా చూడాలని, మిల్లులోపలికి వచ్చిన లారీలపై కవర్లు కప్పే బాధ్యత మిల్లర్లు తీసుకునేలా ఆదేశాలు జారీ చేయాలని, ఎక్కడ దళారుల ప్రమేయం లేకుండా కొనుగోలు జరిగేలా చూడాలని అధికారులను యంపీ ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి, అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, ఆయా శాఖల అధికారులు, మునిసిపల్ కమిషనర్లు, దిశా కమిటీ సభ్యులు, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.
8

## అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలి

**మేకార్తి దినపత్రిక నవంబర్ 13**
**సిద్ధిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**



జిల్లా పరిషత్ హై స్కూల్ బద్దిపడగ విద్యార్థిని విద్యార్థులకు సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్ బాడ్ టచ్, ఈవిటీజింగ్ గంజాయి ఇతర మత్తు పదార్థాలు డ్రగ్ మరియు తదితర అంశాల గురించి అవగాహన కల్పించిన రాజగోపాలపేట ఎస్ఐ వివేక్ మరియు , సిద్దిపేట షీటీమ్ బృందం ఈ సందర్భంగా ఎస్ఐ వివేక్, మాట్లాడుతూ షీటీమ్ యొక్క ప్రాముఖ్యత, నిర్వహించే విధుల గురించి, సైబర్ నేరాల గురించి, ఫోక్సో చట్టాలు మరియు బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల గురించి, ఇవి టీజింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్ తదితర అంశాల గురించి, సోషల్ మీడియా దాని యొక్క పరిణామాల గురించి, సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి అనే అంశాల గురించి, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్, మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సోషల్ మీడియా వల్ల జరుగు నష్టాలు లాభాల గురించి. గతంలో జరిగిన సైబర్ నేరాల గురించి సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. అపరిచిత వ్యక్తులతో ఎలా ప్రవర్తించాలని అంశాల గురించి. యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, మరియు తదితర అంశాల గురించి మరియు చట్టాల గురించి విద్యార్థినిలకు వివరించారు. మరియు ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100,, సిద్దిపేట షిటీమ్ వాట్సప్ నెంబర్ 8712667434 , స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ 9494639498, మహిళా పోలీస్ స్టేషన్ సిద్దిపేట 8712667435 నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ పద్మ, మరియు ఉపాధ్యాయులు , సిద్దిపేట షీటీమ్ సిబ్బంది ఏఎస్ఐ కిషన్, కానిస్టేబుల్ ప్రవీణ్, మహిళా కానిస్టేబుల్ రజిని మరియు మమత పాల్గొన్నారు.

## మైనర్ ను ప్రేమ పేరు తో వేధించిన వ్యక్తి అరెస్ట్

**మేకార్తి దినపత్రిక నవంబర్ 13**
**సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**




సిద్ధిపేట టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ కేసు వివరాలు తెలియపరుస్తూ బాలిక ఇంటికి వెళ్లి ఆమె తల్లి తండ్రులకు మీ కూతురు ని ప్రేమిస్తున్న, పెళ్లి చేసుకుంటా, అని గొడవ చేసిన సమీర్ పై బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎండి అసిఫ్ ఎస్సై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి జ్యూడిషల్ రిమాండ్ కొరకు కోర్ట్ లో హాజరు పరిచనైనది.ఈ సందర్భంగా ఏసిపి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.ఎవరైనా మహిళలను, బాలికలను వేధించిన మరియు చట్ట వ్యతిరేకమైన చర్యలకు పాల్పడినా వారిపై చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకుంటాము అని హెచ్చరించారు.

## కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**మేకార్తి దినపత్రిక నవంబర్ 13**
**జనగామ ప్రతినిధి కర్రోల్ల అన్నమ్మ.**



జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కుమారుడు రాష్ట్ర యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా జనగామ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో మరియు బచన్నపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ కుటుంబ సభ్యుల మధ్య లో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు,వివిధ మండలాల నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నేతలు,కార్యకర్తలు మరియు అభిమానులు తదితరులు పాల్గొన్నారు..




## 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ

**మేకార్తి దినపత్రిక నవంబర్ ప్రతినిధి**
తెలంగాణ రాష్ట్ర రైతులకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శుభవార్త చెప్పారు. తడిసిన ధాన్యం కొనుగోలు చేసి, ప్రకృతి వైపరీత్యాల భారిన పడ్డ రైతాంగానికి బాసటగా ఉంటాం అని రాష్ట్ర పౌరసరఫరాలు, ఇరిగేషన్ శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలలో పూర్తి స్థాయి మౌలిక సదుపాయాల కల్పించాలని అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు నమోదు చేసిన 48 గంటల వ్యవధిలో చెల్లింపులు జరుపాలని అధికారులను ఆదేశించారు.కొనుగోలు కేంద్రాలలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్నారు. ధాన్యం దిగుబడిలో తెలంగాణా కొత్త రికార్డ్ నెలకొల్పిందని, స్వతంత్ర భారత దేశంలో ఇంతటి ఉత్పత్తి ఇదే ప్రథమం అని, ముందెన్నడూ లేని రీతిలో 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం ఇదే ప్రప్రథమం అని ఉత్తమ్ పేర్కొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కేంద్ర హోం శాఖ మంత్రి

**మేకార్తి దినపత్రిక నవంబర్ 13 ముస్తాబాద్**



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం రామలక్ష్మణ పల్లె మాజీ సర్పంచ్ దమ్మ రవీందర్ రెడ్డి కూతురు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ మరియు కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ కో కన్వీనర్ కనమేని చక్రధర్ రెడ్డి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్టిఎఫ్ గంభీరావుపేట మండల శాఖ ఎన్నికలు

**- టిఆర్టిఎఫ్ గంభీరావుపేట మండల అధ్యక్షునిగా ముత్తయ్య గారి నాగరాజు**
**- 2010కంటే ముందు నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపునివ్వాలి**
**- టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 13 గంభీరావుపేట మండల రిపోర్టర్ బోయ లక్ష్మణ్**
నేడు తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ గంభీరావుపేట మండల శాఖ సమావేశం గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీ టు పీజీ పాఠశాల ఆవరణలో జరిగినది.ఇట్టి సమావేశానికి సభాధ్యక్షులుగా టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్ వ్యవహరించినారు. గంభీరావుపేట మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగినది. ఈ మండల శాఖ ఎన్నికల అధికారిగా టిఆర్టి రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయన్నగారి నారాయణ వ్యవహరించగా ఎన్నికల పరిశీలకులుగా టిఆర్టిఎఫ్ రాష్ట్ర బాధ్యులు ఆసాని అనిల్ రెడ్డి వ్యవహరించారు.నూతన కార్యవర్గం. టిఆర్టిఎఫ్ గంభీరావుపేట మండల అధ్యక్షులుగా ముత్తయ్య గారి నాగరాజు (సోషల్ స్కూల్ అసిస్టెంట్ జెడ్ పి హెచ్ ఎస్ గంభీరావుపేట్) గంభీరావుపేట మండల ప్రధాన కార్యదర్శి గా చిట్టెంపెల్లి బాల కిషన్ (స్కూల్ అసిస్టెంట్ జెడ్ పి హెచ్ ఎస్ గంభీరావుపేట ) లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. ఉపాధ్యక్షులుగా ఎస్. సంధ్యారాణి, నజీనా బేగం, గుడి కాడి కొమరయ్య, శనిగరం బాలరాజు, విశ్వనాథుల ప్రసాద్ జిల్లా కౌన్సిలర్లు గా బోయన్న గారి నారాయణ, బానోతు వర్జున్, గద్యాడపూ శ్రీనివాస్, జిల్లెల్ల శ్రీనివాస్ గౌడ్, శనిగరం రామచంద్రం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తదనంతరం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్నికైన ముత్తయ్యగారి నాగరాజు, చిట్టెంపల్లి బాలకిషన్ లు మాట్లాడుతూ... తమను మండల అధ్యక్ష ప్రధానకార్యదర్శులుగా ఎన్నుకున్నందుకు చాలా సంతోషంగా ఉందని, తమ ఎన్నికకు సహకరించిన జిల్లా శాఖకు కృతజ్ఞతలు తెలియజేశారు. వృత్తి నిబద్ధతతో వ్యవహరిస్తూ సంఘ ఆదేశాలకు కట్టుబడి ఉంటామన్నారు ఉపాధ్యాయ హెల్త్ కార్డ్స్ త్వరగా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం టెట్ మినహాయింపు విషయంలో చొరవ తీసుకోని 2010కి ముందు నియామకమైన ఉపాధ్యాయులకు మినహాయించేలా కృషి చేయాలని కోరారు. 190 జీవోకు సంబంధించి శాశ్వత ప్రతిపాదికన స్థానికత ఆధారంగా అందరినీ అడ్జస్ట్ చేయాలని కాంగ్రెస్ మ్యానిపెస్టోలో పేర్కొన్న విధంగా మాట నిలుపుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బోయన్నగారి నారాయణ, విశ్వనాథుల ప్రసాద్, ముత్తయ్య గారి నాగరాజు, చిట్టెంపెల్లి బాలకిషన్ , శనిగారం రామచంద్రం, గంధపు శ్రీనివాస్ , బానోతు వర్జున్, శనివారం బాలరాజు, ఎస్. సంధ్యారాణి, నజీమా బేగ%శీ,%గుడికాడి కొమరయ్య, గుగులోత్ రమేష్ నాయక్, పులి ప్రవీణ్ కుమార్, మూడ్ భరత్, మూడ్ సురేందర్ పోతుగంటి రమేష్, కోల వినయ్ కుమార్, గాజేంగి విష్ణు, మామిడాల రమేష్, సుల్తాన్ రాజు, గోలి రాధకిషన్, బూట్ల శ్రీనివాస్, పేరుక వెంకటేశ్వరరావు, సామల రాములు, ఇప్పకాయల ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.





# ఇష్టమొచ్చినట్లు రేట్లు పెంచేస్తారా?

- భక్తుల ఇబ్బందులను పట్టించుకోరా
- ఆర్జిత సేవా రుసుంను పెంచడంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆగ్రహం
- తక్షణమే రేట్లు తగ్గించి సౌకర్యాల కల్పనపై దృష్టి సారించాలని

మేకార్తి దినపత్రిక, నవంబర్ 13 ప్రతినిధి



కొండగట్టు దేవస్థానంలో ఆర్జిత సేవా రుసుంను భారీగా పెంచడంపట్ల కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కొండగట్టు ఆలయంలో కనీస సౌకర్యాల్లేక భక్తులు ఇబ్బందులు పడుతున్నారని, సౌకర్యాల మీద దృష్టి సారించాల్సిన అధికారులు,వాటిని విస్మరించడమే కాకుండా ఆర్జిత సేవా రుసుం పేరుతో అడ్డగోలుగా ధరలు పెంచడమేంటని ప్రశ్నించారు. ఉదయం కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ దేవాదాయ శాఖ అధికారులతో ఫోన్ మాట్లాడుతూ, కొండగట్టులో ఆర్జిత సేవా రుసుం పెంపుపై అసహనం వ్యక్తం చేశారు. "కొండగట్టు అంజన్న ఆలయంలో భక్తులకు కనీస సౌకర్యాల్లేవు. తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ టైంలో కనీస సౌకర్యాలపై దృష్టి సారించకుండా అడ్డగోలుగా ఆర్జిత సేవా రుసుంను పెంచడమేంటి అని ప్రశ్నించారు. తక్షణమే ఆర్జిత సేవా రుసుంను తగ్గించాలని సూచించారు. అట్లాగే కొండగట్టు దేవస్థానంలో కనీస సౌకర్యాల కల్పనపై దృష్టి పెట్టి, భక్తులకు ఇబ్బందులను తొలగించాలని కోరారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం

మేకార్తి దినపత్రిక నవంబర్ 13 ప్రతినిధి



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు అధ్య కంటి హాస్పిటల్ కంటి వైద్య నిపుణులు డాక్టర్ మాధవి,డాక్టర్ బాలకిషన్, ఆధ్వర్యంలో 120మంది విద్యార్థినీ,విద్యార్థులకు మరియు అధ్యాపక బృందానికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు అందజేయడం జరిగింది. చేయగా 32మంది విద్యార్థులకు దృష్టిలోపాన్ని గుర్తించారు. మరియు అధ్యాపక బృందానికి కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది.డాక్టర్ విద్యార్థినీ,విద్యార్థులతో మాట్లాడుతూ ఆరోగ్యం,భవిష్యత్తు పట్ల అవగాహన కల్పిస్తూ తగు సూచనలు చేశారు.

# టీ బి ముక్త భారత్ పై అవగాహన

మేకార్తి దినపత్రిక, నవంబర్ 13 ముస్తాబాద్



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ హైస్కూల్లో విద్యార్థులకు ,టీ బి ముక్త భారత్ పై టీ బి చాంపియన్స్ కొల్లూరి నర్సయ్య , ఆరుట్ల వెంకట్ రెడ్డి అవగాహన కల్పించారు. టీ బి లక్షణాలు రెండు వారాలకు మించి దగ్గు రాత్రి సమయంలో జ్వరం అధిక బరువు తగ్గడం, ఆకలి మందగించడం, ఛాతిలో నొప్పి, దగ్గినప్పుడు రక్తం, రావడం ఇలాంటి లక్షణాలు గల వారు ఎవరైనా ఉంటే వెంటనే డాక్టర్ను సంప్రదించి తెమడ పరీక్ష ఎక్స్ రే చేయించుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం చిట్యాల రేణుక, ఆశలు రేణుక, దేవిక ,పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఎస్ వాలంటీర్ కు అభినందన.



మేకార్తి దినపత్రిక నవంబర్ గంభీరావుపేట మండల రిపోర్టర్ బోయ లక్ష్మణ్

గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ లో బి.ఏ.ఫైనలియర్ చదువుతున్న సామల్ల సంపత్,గుజరాత్ లోని రామచంద్రనాథ్ నార్త్ గుజరాత్ విశ్వవిద్యాలయంలో అక్టోబర్ 31 నుంచి ఈనెల తొమ్మిదో తేదీ వరకు జరిగిన ప్రీ రిపబ్లిక్ డే శిక్షణ శిబిరంలో పాల్గొన్నాడు. శిక్షణ పూర్తి చేసుకొని బుధవారం తిరిగి రాగా, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి విజయలక్ష్మి మేడం శిక్షణ సర్టిఫికెట్ అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులు జనవరి 26న ఢిల్లీలో జరిగే గణతంత్ర దినోత్సవ కవాతులో పాల్గొనడానికి ఎంపిక అవుతారని తెలిపారు. ఈ అవకాశం మనకు కళాశాల విద్యార్థి సామల సంపత్ ఎంపిక కావటం గర్వకారణం అన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్.ఎం.ప్రభాకర్, ఎన్ ఎస్ ఎస్.పి.ఓపాక ధర్మపురి, ఐ క్యూ ఏ సి కోఆర్డినేటర్ డాక్టర్.వై. ఆంజనేయులు,టి.ఎస్.కే.సి.కోఆర్డినేటర్ డాక్టర్.జై. శ్రావణ్ కుమార్, వి.వాణి,డాక్టర్.ఆది విష్ణు, డాక్టర్.కె. వి.బిక్షమయ్య, మనోహర్,జగన్నాథం మహేష్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, భార్గవి, రమ్య, రవీందర్, తదితర అధ్యాపకులు అధ్యాపకేతర బృందం అభినందించారు.

# బాల్య వివాహాల రహిత జిల్లాగా నిలవాలి

- బాలల హక్కుల పరిరక్షణకు కృషి చేయాలి
- బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించాలి
- గుడ్ టచ్.. బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించాలి
- రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు ఎం చందన
- హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

మేకార్తి దినపత్రిక నవంబర్ 13 సిరిసిల్ల ప్రతినిధి





బాల్య వివాహాల రహిత జిల్లాగా రాజన్న సిరిసిల్ల నిలవాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు ఎం చందన పేర్కొన్నారు. మిషన్ వాత్సల్యలో భాగంగా బాలల హక్కుల పరిరక్షణ, అమలవుతున్న పథకాలు, బాల్య వివాహాల నిర్మూలన తదితర అంశాలపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో వివిధ శాఖల అధికారులతో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు.మిషన్ వాత్సల్యలో భాగంగా బాల్య వివాహాలు, బాల కార్మికుల కేసులు, వారి హక్కుల పరిరక్షణ తీసుకుంటున్న చర్యలు, వివిధ అంశాలపై ఆయా శాఖల అధికారులతో సమీక్ష చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు ఎం చందన మాట్లాడారు. బాల్య వివాహాల రహిత జిల్లాగా తీర్చిదిదేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని పిలుపునిచ్చారు. బాల కార్మికుల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, వారిని సమీప విద్యాలయాల్లో చేర్పించాలని, అనాథ పిల్లలు, ఆర్థికంగా వెనుకబడిన వారి పిల్లలను రెసిడెన్షియల్ స్కూళ్లలో జాయిన్ చేయాలని సూచించారు. విద్యాలయాలు, హాస్టల్ లో గుడ్ టచ్.. బ్యాడ్ టచ్, సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల వినియోగంతో కలిగే దుష్ప్రభావాలపై, 1098 హెల్ప్ లైన్ పై అవగాహన కల్పించాలని ఆదేశించారు. విద్యార్థులను విద్యా ద్వారా సామాజికంగా, ఆర్థికంగా రాణించేలా తీర్చిదిద్దాలని సూచించారు. అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు పోషకాహారం అందించాలని, సేవలపై విస్తృత ప్రచారం చేయాలని ఆదేశించారు. అనంతరం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. బాల్య వివాహాల రహిత జిల్లాగా తీర్చిదిద్దుతామని, చిల్డ్రన్ హెూమ్ పనులు పూర్తి చేయిస్తామని, పిల్లల సంరక్షణ, వారి హక్కుల పరిరక్షణకు అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.సమావేశంలో సీడబ్ల్యూసీ చైర్మన్ అంజయ్య, డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, డీ వీహెచ్ఓ రవీందర్ రెడ్డి, డీఈఓ వినోద్ కుమార్, డీఎస్పీ చంద్ర శేఖర్ రెడ్డి, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, జీసీడీఓ పద్మజ ఆయా శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 6న ఢిల్లీలో 6 చోట్ల పేలుళ్లకు జైషే కుట్ర.. పట్టుబడ్డ ఉగ్రవాదుల వెల్లడి

- బాబ్రీ మసీదు కూల్చివేతకు ప్రతీకార దాడులకు ప్లాన్
- సహచరులు పట్టుబడడంతోనే డాక్టర్ ఉమర్ ఆత్మాహుతి దాడి
- 1992 డిసెంబర్ 6న బాబ్రీ మసీదును కూల్చివేసిన కరసేవకులు
- ఢిల్లీలోని ఎర్రకోట వద్ద జరిగిన పేలుడు ఘటనపై వెనక ఉగ్రవాదుల భారీ కుట్ర తాజాగా వెలుగులోకి వచ్చింది.

మేకార్తి దినపత్రిక నవంబర్ 13 ప్రతినిధి




బాబ్రీ మసీదు కూల్చివేతకు ప్రతీకారంగా వచ్చే నెల 6న ఢిల్లీ ఎన్సీఆర్ పరిధిలో ఆరేడు చోట్ల పేలుళ్లు జరపాలని ఉగ్రవాదులు ప్లాన్ చేసినట్లు తేలింది. ఈ కుట్రను అమలు పరిచే క్రమంలో కారులో అసాల్ట్ రైఫిల్ తో ఓ డాక్టర్ పట్టుబడడం, మిగతా ఉగ్రవాదులనూ పోలీసులు అరెస్టు చేయడంతో పేలుళ్ల ప్లాన్ బెడిసికొట్టింది. సహచరులంతా పట్టుబడడంతో డాక్టర్ ఉమర్ మొహమ్మద్ ఎర్రకోట వద్ద కారులో ఆత్మాహుతి దాడి చేశాడని అధికారులు తెలిపారు. 1992 డిసెంబర్ 6న ఢిల్లీలోని బాబ్రీ మసీదును కరసేవకులు కూల్చివేసిన విషయం తెలిసిందే. రామజన్మభూమిలో మసీదు నిర్మించారనే ఆరోపణలతో కరసేవకులు ఈ కూల్చివేతకు పాల్పడ్డారు. దీనిపై పాకిస్థాన్ కేంద్రంగా ఉగ్రవాద కార్యకలాపాలు కొనసాగిస్తున్న జైషే మహ్మద్ సంస్థ పలుమార్లు హెచ్చరికలు జారీ చేసింది. బాబ్రీ కూల్చివేతకు ప్రతీకారంగా భారత్ లో పేలుళ్లకు పాల్పడతామని తెలిపింది. తాజాగా వచ్చే నెల 6వ తేదీన ఢిల్లీ%-%ఎన్సీఆర్ పరిధిలో పేలుళ్లకు ప్లాన్ చేసింది. పోలీసులకు పట్టుబడక ముందు ఉగ్రవాదులు ఢిల్లీలోని పలు ప్రాంతాలలో రెక్కీ నిర్వహించినట్లు తేలింది. ఆత్మాహుతి దాడికి పాల్పడిన డాక్టర్ ఉమర్ మహ్మద్ ఎరుపు రంగు కారులో ఎర్రకోటతో పాటు ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో రెక్కీ నిర్వహించాడని పట్టుబడిన ఉగ్రవాదులు వెల్లడించినట్లు సమాచారం. డాక్టర్లు కావడంతో వారిని ఎవరూ అనుమానించలేదని తెలుస్తోంది. ఈ క్రమంలోనే పేలుళ్లకు అవసరమైన ఐఈడీ సహా ఇతరత్రా ఏర్పాట్లను ఉగ్రవాదులు పకడ్బందీగా చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. కారులో అసాల్ట్ రైఫిల్ తో డాక్టర్ పట్టుబడడంతో ఈ ఉగ్రవాద డొంక కదిలిందని, మిగతా ఉగ్రవాదులు పట్టుబడడంతో పేలుళ్ల కుట్ర భగ్నమైందని అధికారులు వెల్లడించారు.

# చివరి గింజ కొనుగోలు దాకా రైతులకు అండగా ఉండాలి

- ఎక్కడా ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలి
- రైతులకు అండగా ప్రజా ప్రభుత్వం
- రైతు సంబంధిత పథకాలకు లక్ష కోట్లకు పైగా వ్యయం
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
- ఖరీఫ్ సీజన్ 2025-2026 కొనుగోళ్లపై సమీక్ష సమావేశం

మేకార్తి దినపత్రిక నవంబర్ - 13 సిరిసిల్ల ప్రతినిధి




ఆరుగాలం కష్టపడి పండించిన పంట ఉత్పత్తుల చివరి గింజ కొనుగోలు వరకూ రైతులకు అధికారులు అండగా ఉండాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సూచించారు. ఖరీఫ్ సీజన్ 2025- 2026 వరి, పత్తి, మక్కల కొనుగోళ్లపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు.ముందుగా జిల్లాలో 4,50,000 మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని వ్యవసాయ అధికారులు అంచవేశారని, దాదాపు 3లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసేందుకు ఏర్పాటు చేస్తున్నామని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ఐకేపీ 156, పీఏసీ ఎస్ 72, డీసీఎంఎస్ 1, మెప్మా అద్వర్యంలో 7 మొత్తం 236 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని, సీసీఐ ఆధ్వర్యంలో ఐదు కొనుగోలు కేంద్రాలు, మార్క్ ఫెడ్ ఆద్వర్యంలో మక్కల కొనుగోలుకు రెండు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని వెల్లడించారు. 70 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం, 17 వేల క్వింటాళ్ల పత్తి కొనుగోలు చేశారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో రైతులకు అండగా నిలుస్తుందని, వారి సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. 20 నెలల కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా రూ. లక్ష కోట్లకు పైగా రైతు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు వెచ్చించిందని వెల్లడించారు. 20 వేల కోట్లకు పైగా రుణమాఫీ రైతులకు చేసిందని తెలిపారు. ఇప్పటికే జిల్లాలోని ఆయా మండలాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధరకు దాన్యం కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా కొనుగోళ్లు చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల నుంచి రైస్ మిల్లులకు వచ్చే ధాన్యాన్ని ఎప్పటికప్పుడు దించుకొని సహకరించాలని, ధాన్యం కొనుగోలు వివరాలు ఆన్లైన్ చేసి రైతుల బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా చూడాలని సూచించారు. లారీల కాంట్రాక్టర్లు తాము అగ్రిమెంట్ ప్రకారం వాహనాలు అందుబాటులో పెట్టీ, రైతులకు ఇబ్బంది కాకుండా చూడాలని, రవాణా శాఖ అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. రైస్ మిల్లర్లు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా సీఎంఆర్ ఇవ్వాలని, బ్యాంక్ గ్యారంటీ చెల్లించాలని సూచించారు. రైస్ మిల్లర్ల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కౌలు రైతులు, ఇతర రైతుల వివరాలు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, వారు పంట ఉత్పత్తులు విక్రయించుకోవడంలో ఇబ్బందులు తొలగించాలని సూచించారు. పంటల నమోదు ఆన్లైన్లో పక్కాగా చేయాలని తెలిపారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, డీసీఎస్ఓ చంద్ర ప్రకాశ్ ఆయా శాఖల అధికారులు, రైస్ మిల్లర్లు, వ్యవసాయ అధికారులు, లారీ కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# నార్కోటిక్ డాగ్స్ తో తనిఖీలు




మేకార్తి దినపత్రిక నవంబర్ 13
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

నార్కోటిక్ డాగ్స్ తో గంజాయి ఇతర మత్తుపదార్థాల నివారణ గురించి సిద్దిపేట టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సిద్దిపేట పట్టణంలోని వడ్డెర కాలనీలో ఉన్న కిరాణా షాపులు, టీ కొట్టులు, మరియు ఇతర అనుమానాస్పద ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించడం జరిగింది. గంజాయి ఇతర మత్తుపదార్థాల పై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగింది గంజాయి రహిత జిల్లా గురించి ప్రతి ఒక్కరూ సహకరించాలి.యువత తాత్కాలిక ఆనందం కొరకు జీవితాలు నాశనం చేసుకోవద్దు ఈ సందర్భంగా టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం నార్కోటిక్ డాగ్స్ తో తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పట్టణంలో డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల గురించి నార్కోటిక్ డాగ్స్ తో తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు మరియు మత్తు పదార్థాలు కలిపిన చాక్లెట్స్ ఎవరైనా కలిగి ఉన్నా లేక అక్రమంగా రవాణా చేసిన పాన్ షాపులలో కానీ ఇతర షాపులలో అమ్మిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గంజాయి ఇతర మత్తుపదార్థాలు ఎవరైనా కలిగి ఉంటే, అమ్మిన, విక్రయించిన వెంటనే డయల్ 100 లేదా తెలంగాణ యాంటీ నార్కటిక్స్ బ్యూరో టోల్ ఫ్రీ నెంబర్,1908 లేదా టూ టౌన్ పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సత్యం, కానిస్టేబుల్ లింగం మరియు కనుకయ్య, మహిళా కానిస్టేబుల్ చిత్ర , పాల్గొన్నారు.

# అనుమానస్పద ప్రాంతాలలో తనిఖీలు

మేకార్తి దినపత్రిక, నవంబర్ 13
సిద్దిపేట మండల రిపోర్టర్ రంజిత్ కుమార్





నార్కోటిక్ డాగ్స్ తో గంజాయి ఇతర మత్తుపదార్థాల నివారణ గురించి సిద్దిపేట టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సిద్దిపేట పట్టణంలోని వడ్డెర కాలనీలో ఉన్న కిరాణా షాపులు, టీ కొట్టులు, మరియు ఇతర అనుమానాస్పద ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించడం జరిగింది. గంజాయి ఇతర మత్తుపదార్థాల పై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగింది, గంజాయి రహిత జిల్లా గురించి ప్రతి ఒక్కరూ సహకరించాలి.యువత తాత్కాలిక ఆనందం కొరకు జీవితాలు నాశనం చేసుకోవద్దు ఈ సందర్భంగా టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ మాట్లాడుతూ,పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం నార్కోటిక్ డాగ్స్ తో తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పట్టణంలో డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల గురించి నార్కోటిక్ డాగ్స్ తో తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు మరియు మత్తు పదార్థాలు కలిపిన చాక్లెట్స్ ఎవరైనా కలిగి ఉన్నా, లేక అక్రమంగా రవాణా చేసిన పాన్ షాపులలో కానీ ఇతర షాపులలో అమ్మిన, చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గంజాయి ఇతర మత్తుపదార్థాలు ఎవరైనా కలిగి ఉంటే, అమ్మిన, విక్రయించిన వెంటనే డయల్ 100 లేదా తెలంగాణ యాంటీ నార్కటిక్స్ బ్యూరో టోల్ ఫ్రీ నెంబర్,1908 లేదా టూ టౌన్ పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సత్యం, కానిస్టేబుల్ లింగం, కనుకయ్య, మహిళా కానిస్టేబుల్ చిత్ర , పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక పర్మిషన్ ఇవ్వాలి

మేకార్తి దినపత్రిక నవంబర్ 13 గంభీరావుపేట మండల రిపోర్టర్ బోయ లక్ష్మణ్



గంభీరావుపేట మండలంలోని ఇందిరమ్మ ఇండ్లకు ప్రభుత్వం ఎలాంటి డిడి రుసుం లేకుండా అందిస్తున్నప్పటికీ ఇసుక ట్రాక్టర్లు అనుమతులతో లబ్ధిదారులకు రవాణా చేస్తున్న కొంతమంది ఇందిరమ్మ లబ్ధిదారులకు పర్మిషన్ రాక బేస్ మీట్ వరకే ఆగిన పనులు సంబంధిత అధికారులు మాత్రం ప్రభుత్వ పనుల కాంట్రాక్టర్లకు ఇసుక పర్మిషన్ ఇస్తున్నారని పలువురు లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు.

# వివాహ మహోత్సవానికి హాజరైన బిజెపి మండల నాయకులు

మేకార్తి దినపత్రిక నవంబర్ 13 ప్రతినిధి



రాజన్న సిరిసిల్ల జిల్లా భారతీయ జనతా పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ కుమారుని వివాహం వేములవాడ భీమేశ్వర గార్డెన్ లో వధూవరులను ఆశీర్వదించారు.
మండల అధ్యక్షులు కోడె రమేష్, డాక్టర్ సత్యనారాయణ, బాలయ్య, అశోక్ ఏలేందర్ నర్సింలు, శీల రాజు. నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో ప్రథమ స్థానం... ఆంధ్ర. మహారాష్ట్ర. తెలంగాణ రాష్ట్రాల్లో మూడవ స్థానం సాధించిన రేపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని...బొడ్డు వర్షిణి...

మేకార్తి దినపత్రిక నవంబర్ 13

సదిష ఫౌండేషన్ వారు మూడు రాష్ట్రాల్లో నిర్వహించిన మ్యాథమెటిక్స్ టాలెంట్ టెస్ట్ 2025 పరీక్షల్లో రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలములోని రేపాక గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న బొడ్డు వర్షిణి ఈ టాలెంట్ పరీక్ష లలో పాల్గొని మన తెలంగాణ రాష్ట్రములో ప్రథమ స్థానం సాధించి అలాగే మూడు రాష్ట్రాల్లో నిర్వహించిన మ్యాథమెటిక్స్ టాలెంట్



టెస్ట్ లో కూడా మూడవ స్థానంలో 3వ ర్యాంక్ సాధించింది ...అందుకు గాను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేవతి గారు మాట్లాడుతూ మన రేపాక గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న బొడ్డు వర్షిణి ఇలా మ్యాథమెటిక్స్ టాలెంట్ టెస్ట్ లో పాల్గొని ప్రథమ స్థానం సాధించినందుకు చాలా సంతోషంగా ఉందని ఆ విద్యార్థినికి ర్యాంక్ సాధించినందుకు గాను కార్పొరేట్ కాలేజీలు ఉచితంగా చదువు తో పాటు హాస్టల్ వసతి కూడా ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది అని అలాగే చదువుతున్న రోజుల్లో కూడా ఇంటికి రాను పోను కూడా డబ్బులు పెట్టనివ్వకుండా వారే ఉచితంగా పంపివ్వడం తీసుకెళ్లడం జరుగుతుంది అన, వీరి తో పాటు ఇతర పాఠశాలలకు చెందిన మొదటి 80మంది విద్యార్థులకు కూడా ఇంటర్ మీడియాట్ చదువు ఉచితంగా చెప్పడం జరుగుతుంది అని.వీరిని ఆదర్శంగా తీసుకుని ఇతర విద్యార్థిని విద్యార్థులు బాగా చదువుకోవాలని రేవతి మేడం మాట్లాడుతూ అన్నారు, 3వ ర్యాంక్ సాధించిన బొడ్డు వర్షిణి కి శు భాకాంక్షలు తెలిపారు ఈకార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తల్లితండ్రులు బొడ్డు రాజు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు...

# చరిత్రకెక్కనున్న మేడారం,,!!

- గిరిజన సంప్రదాయం సంస్కృ తి ప్రపంచవ్యాప్తంగాతెలియా లె,,
- ఇప్పటికె ఆలస్యమైంది జాతర సమీపిస్తుంది,,
- పనుల్లో వేగం పెంచితే బాగుంటది,,
- ఇంకా వేగంగా జరగాలి డిశంబ రె చివరిది,
- జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులె టి,కొండసురేఖ, సూచనలు, అడ్లూరి,,సీతక్క



సమీక్ష,

మేకార్తి దినపత్రిక నవంబర్ 13

మేడారం మహాజాతర ఈసారి చరిత్ర కెక్కనున్నదని మంత్రులు సూచించారు,మహజతర సమీపిస్తుంది,గిరిజన సంప్రదాయం, వాల్లసంస్కృతి ప్రపంచవ్యాప్తంగా



తెలిసేలా ఉండాలని సి ఎం అన్నారు. అదేవిధంగా పనులు ఉండాలని మాస్టర్ ప్లాన్ రూపొందించి ఆదునిక పరిజ్ఞానం దోహదపడుతుంది, ఈక్రమంలొ పనులుచకచకా కావాలని కోరారు, నలుగురు మంత్రులను సి ఎం మేడారం పోయిరమ్మన్నారు .పొంగులేటిశ్రీనివాస్ రెడ్డి జిల్లా ఇంచార్జీమంత్రి,సీనియర్ మంత్రి అడ్లూరి ,,దేవాదాయశాఖ మంత్రి కొండాసురేఖ,గిరిజన,శిశు సంక్రేమ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క మేడారాన్ని సందర్శించారు, గద్దెలు,,ప్రహరీ పనులు వెగం పెంచాలె,,!!గద్దెలు,ప్రహరీగోడ పనులు వేగం పెంచాలని ,సమయం ఆసన్నమైందని మంత్రులు సూచించారు, పనులు ఏ మేరకు పురొగతిలోకి వచ్చాయి ఆర్ అండ్ బి ఈ ఈ ఉన్నతాదికారులు తెలిపారు,ఈ ఎన్ సి చీఫ్ మ్యాప్ ద్వార వివరించగా పనులు నేరుగా పూర్తవుతుండగా మ్యాపెందుకని పొంగులేటి అనడంతొ సీతక్క అంతెకదన్నారు,

# కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని మెడికల్ కాలేజీలో పనిచేస్తున్న కాంట్రాక్టు మరియు ఔట్సోర్సింగ్ సిబ్బందికి పెండింగులో ఉన్న వేతనాలు చెల్లించాలి

- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్

మేకార్తి దినపత్రిక నవంబర్ 13

కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా మెడికల్ కాలేజీలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ మరియు థర్డ్ పార్టీ సిబ్బందికి పెండింగులో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ కోరారు. లిబుధవారం రోజున ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ శ్రీలక్ష్మి కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ మాట్లాడుతూ మెడికల్ కాలేజీలో పనిచేస్తున్న సిబ్బంది అందరికీ పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించి,కనీస వేతనం రూ. 26,000/- ,ఈపీఎఫ్%డ%ఈఎస్ఐ సౌకర్యం కల్పించి ఇతర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.కుమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని మెడికల్ కాలేజీలో కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న సిబ్బందికి కనీస వేతనం అమలు చేయకపోవడంతో వీరంతా శ్రమ దోపిడీకి గురవుతున్నారని,అలాగే వీరికి ఇప్పటివరకు ఈపీఎఫ్ పూర్తి వివరాలు తెలియజేయడం లేదని,అలాగే ఈఎస్ఐ కార్డ్స్ ఇవ్వలేదని. వేతనాలు చెల్లించకపోవడంతో కార్మికులు పస్తులు ఉంటూ కుటుంబాలతో అనేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు,



డిమాండ్లు

1.కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోనే మెడికల్ కాలేజీలో డి ఎం ఇ పరిధిలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ మరియు థర్డ్ పార్టీ సిబ్బంది ఉద్యోగులందరిను ఎలాంటి షరతులు లేకుండా రెగ్యులర్ చేయాలి
2. పెండింగులో ఉన్న జీతాలు వెంటనే చెల్లించాలి,
3. కార్మికులకు రావాల్సిన ఇ పి ఎఫ్ పూర్తి వివరాలు తెలియజేయాలి,ఇ ఎస్ ఐ కార్డ్స్ ఇవ్వాలి
4.పనికి తగ్గ వేతనం చెల్లించాలి అలాగే కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలి
5. గుర్తింపు కార్డ్స్ ఇవ్వాలి, అపాయింట్మెంట్ లెటర్స్ ఇవ్వాలి
6. కాంట్రాక్టు వ్యవస్థను రద్దుచేయాలి, ప్రభుత్వమే కార్పొరేషన్ ద్వారా వేతనాలు చెల్లించాలి
7.ప్రతినెల ఒకటో తేదీన బ్యాంక్ ద్వారా వేతనాలు చెల్లించాలి
8. కొత్తగా నియమించబడిన సిబ్బందికి కూడా ఇ పి ఎఫ్ ఏసీ ఇ ఎస్ ఐ సౌకర్యం కల్పించాలి, గుర్తింపు కార్డ్స్ఇవ్వాలి,అపాయింట్మెట్ లెటర్స్ ఇవ్వాలి.
9.జాతీయ పండుగ లీవులు ఇవ్వలి..
10.మహిళ ఉద్యోగికి 240 రోజులు ప్రసూతి సెలవులు ఇవ్వాలి
11. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి.
12.ప్రతి కార్మికునికి రెండు జతల బట్టలు ఇవ్వాలి..

# జలగలంచ గొత్తగూడెంలో భరోసా భత్తెం,,,!!

- చలికి ఇబ్బందిపడుతున్న గొత్తెగిరిజనులు,,
- గొత్తెటల ఇబ్బందినిచూసిచలించి న సీతక్క,
- కాంగ్రేసు తాడ్వాయి మండలక మట్టి మంత్రిదృష్టికితెచ్చె,,
- పిల్లలు,పెద్దలకు దుప్పట్లు పంపివి చేసెను,,
- అదనపుకలెక్టర్ మహేందర్ ఆద్వర్యంలొ,,
- పేదలను ఆదుకోవడమె లక్ష్మి సీతక్క వెల్లడి,

మేకార్తి దినపత్రిక నవంబర్ 13



పేదలను అనుకోవడము లక్షంగా ముందుకు సాగుతున్న అవిచ్ఛిన్నంగా చేపడుతున్నామని సితక్కతెలిపారు. కాంగ్రేసు ప్రభుత్వం ఎన్నోసంక్షేమపథకాలను చేపట్టి ప్రజలను ఆదుకుంటుండగా కొందరు కావాలని బెయదచల్లె ఆరోపనలు చేయడం ప్రజలు చూస్తూనె ఉన్నట్లుతెలిపారు ప్రజలె తగినగుణపాఠం చెప్పేరోజు వస్తుందని సీతక్క అన్నారు. ఎజెన్సీలోని అడవుల్లొ దుర్భరంగా ఉంటున్న జలగలంచ గొత్తెకోయగూడెంను మంత్రి బుధవారం సందర్సించారు.అదనపుకలెక్టర్ మహేందర్ జి ఆద్వర్యంలొ ,తాడ్వాయి మండలకాంగ్రేసు కమిటి దృష్టితేవడంతొ గొత్తెలు అడవుల్లొ చలికి ఇబ్బందులు పడుతున్నట్లు తనదృష్టికి వచ్చిందన్నారు దీంతొ ఈఆజిప్షియన్ దృష్టిలొ పెట్టుకుని వాల్లకు సరిపడా దుప్పట్లు, బట్టలు, ఆహరసరుకులు పంపిణిచేశారు. ఇప్పుడు ఎలాంటి పనులు లేనందున గాసం పంపిణిచేశారు, గొత్తెకోయగిరిజనులు హర్షంవ్యక్తం చేశారు,

# మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శలు

మేకార్తి దినపత్రిక నవంబర్ 13



జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం సిరికొండ గ్రామానికి చెందిన గజ్జెల శ్రీనివాస్ క్యాన్సర్ తో బాధపడుతు మృతి చెందగా మృతుడి కుటుంబ సభ్యుల్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసి 10 వేల ఆర్థిక సహాయాన్ని అందించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అనంతరం మండలంలోని మద్దునూర్ గ్రామానికి చెందిన బండారి తిరుపతికి ఇటీవల నడుము ఆపరేషన్ జరుగ గా తిరుపతిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అనంతరం ధర్మపురి మండలం రామయ్య పల్లె గ్రామ వాస్తవ్యులు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కాళ్ళ జగన్ తల్లి శంకరమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా జగన్ తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అనంతరం ఈ పరామర్శలో డి సి ఏం ఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి మాజీ జెడ్పిటిసి సౌల భీమన్న నాయకులు అయ్యోరి రాజేష్ సంఘీ శేఖర్, బుగ్గారం మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు

# నడుస్తున్న బెల్ట్ షాపులను రద్దు చేయాలి.

- సిరిసిల్ల పట్టణంలో కల్తీ కల్లు డిపోలలను రద్దు చేయాలి.
- కల్లు డిపోల యజమానులపై చర్య తీసుకోవాలి.



మేకార్తి దినపత్రిక నవంబర్ 13

నిరుపేద ప్రజల ధనతోపిడిని ప్రభుత్వం అరికట్టాలి. సిరిసిల్ల పట్టణంలో కల్లుల డిపోలు మూసివేయాలని కల్లు డిపోల యజమానులపై క్రిమినల్ కేసు పెట్టి జైలు పంపాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్.పి.ఐ) రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ డిమాండ్ చేశారు. జిల్లాలో నిరుపేద ప్రజలను తాగుడుకు బానిస చేసి వారి డబ్బులను ధనం రూపకంగా దోచుకుంటున్నారని ఆరోపించారు. జిల్లా వ్యాప్తంగా బెల్ట్ షాపులలో జీరో మాల్ ను నిరుపేదలకు అమ్మి నిరుపేదల ఆరోగ్యంతో ఆటలాడుకుంటున్నారని మండిపడ్డారు. సిరిసిల్ల పట్టణంలో కల్తీకల్లు అమ్ముతున్నారని కల్లు డిపోలు ఏర్పాటు చేసిన యజమానులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయకుండా కల్లు డిపోలలో మహిళలకు.ఇతరులకు కల్లును విక్రమిస్తూ కల్లు డిపోల్లోనే మహిళలు మధ్య సేవించి మతిస్థిమితం డిపోలోనే సోయి లేకుండా పడిపోతున్నారు. కల్తీకల్లు తాగడం వల్ల కార్మికు. మహిళలు సోయి లేకుండా కల్లు డిపోలో విప్తంగా (లిబట్టలు లేకుండా పడిపోతున్నారు) కల్తీ కల్లు వల్లనే బలహీనంగా ఇబ్బందులు గురవుతున్నారని. సంబంధిత జిల్లా ఎక్స్చేంజ్ అధికారులు చూసి చూడనట్టు కళ్ళు మూసుకొని అవినీతి నిద్రలో ఉన్నారని అన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ . జిల్లా ఎస్పీ వెంటనే విచారణ చేపట్టి. వీరి పైన చర్యలు తీసుకోవాలని కల్లు డిపో యజమానులు మరియు బెల్ట్ షాపులలో జీరో మల్ అమ్ముతున్న వ్యాపారులపై క్రిమినల్ కేసు పెట్టి జైలు పంపాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్.పి.ఐ) నుండి డిమాండ్ చేస్తున్నామని ఒక ప్రకటనలో అన్నారు.

ఇట్లు కుతాడి శివరాజ్ రాష్ట్ర అధ్యక్షులు రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా

## దేశ సమైక్యతకు పటేల్ కృషి: ఎంపీ

మేకార్తి దినపత్రిక నవంబర్ 13




దేశ సమగ్రతకు ప్రత్యేక సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి చేశారని ఎంపీ రఘునందన్ రావు అన్నారు. సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతోత్సవాల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ఎన్నో సంస్థానాలను భారత దేశంలో కలిపిన ఘనత పటేలు దక్కుతుందని చెప్పారు. ఆయన స్ఫూర్తితో నేటి యువత, విద్యార్థులు ముందుకు సాగాలని పేర్కొన్నారు

## జిల్లా ఎస్పీను ను కలిసిన సీపీఐ బృందం.

మేకార్తి దినపత్రిక నవంబర్ 13



సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరతోష్ పంకజ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన సిపిఐ సంగారెడ్డి జిల్లా ప్రతినిధి బృందం సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎంఎ రహిమాన్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి మహబూబ్ ఖాన్ జిల్లా కౌన్సిల్ సభ్యులు శివశంకర్ బి అనురాధ ఎల్ వేణుగోపాల్ రమేష్ ఎం లక్ష్మణ్......

## తండ్రి ప్రభుకు గౌరవ డాక్టరేట్ కూతురు అక్షితకు డాక్టర్ సీటు

- డప్పు కళాకారుల ఘన సన్మానం

మేకార్తి దినపత్రిక నవంబర్ 13



జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికి చెందిన సామాజిక సేవకుడు, చిత్రకారుడు, అంతర్జాతీయ క్రీడాకారుడు, డప్పు కళాకారుడు అంబాల ప్రభాకర్ (ప్రభు) ఇటీవల తమిళనాడు రాష్ట్రంలోని హెూసూర్ నగరంలో నిర్వహించిన కార్యక్రమంలో సామాజిక సేవా రంగంలో చేసిన విశిష్ట సేవలకు గుర్తింపుగా గౌరవ డాక్టరేట్ అవార్డు అందుకున్నారు.అదే సమయంలో ఆయన పెద్ద కుమార్తె అంబాల అక్షిత 2024%-%25 విద్యా సంవత్సరంలో నీట్ ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించి ఎం.బి.బి.ఎస్ సీటు పొందింది.ఈ రెండు సంతోషకర సందర్భాలను పురస్కరించుకుని మడిపల్లి నర్తన డప్పు కళా బృందం కళాకారులు మంగళవారం జమ్మికుంట న్యూ జర్నలిస్ట్ కాలనీలోని ప్రభు నివాసంలో ఘనంగా సన్మానించారు

## కుల దురహంకార హత్యకు గురైన శ్రావణి కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ ఈనెల 22 తేదిన చలో కలెక్టరేట్ పిలుపునిస్తూ



మేకార్తి దినపత్రిక నవంబర్ 13

తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మ డావి గణపతి తెలిపారు. కెరమెరి మండల కేంద్రంలోని చలో 22న కలెక్టరేట్ కు సంబంధించిన కరపత్రాలు మంగళవారం రోజున ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రావణి కుటుంబానికి వెంటనే ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని శ్రావణి హత్య కేసు పై ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా నిందితుడిని విచారణ జరిపి కఠినంగా శిక్షించాలని కోరుతూ శ్రావణి కుటుంబానికి 25 లక్షల పరిహారం. అలాగే ఇందిరమ్మ ఇల్లు. ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఆత్రం భీమ్రావు. కుమ్రా జంగు .నైతం మనిక్రావు తదితరులు పాల్గొన్నారు

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

మేకార్తి దినపత్రిక నవంబర్ 13



పెద్దపెల్లి జిల్లా ధర్మారం మండలం కమ్మరి ఖాన్ పేట గ్రామానికి చెందిన పబ్బతి మునెమ్మ మెంగని రాయమల్లు, లక్ష్మి ఇటీవల పలు కారణాలతో మృతిచెందగా మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించు తన ప్రగాఢ సానుభూతి తెలిపిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అనంతరం జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం దీకొండ గ్రామ వాస్తవ్యులు బిఆర్ఎస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు ఇటీవలే అనారోగ్యంతో మరణించగా కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఈ పరామర్శలో ధర్మారం మండలం, పెగడపల్లి మండల లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు

## మౌలానా అబుల్ కలాం సేవలు మరువలేనివి

మేకార్తి దినపత్రిక నవంబర్ 13



మొదటి విద్యాశాఖ మంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశానికి అందించిన సేవలు మరువలేనివని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. మంగళవారం ఆయన జయంతి కార్యక్రమాన్ని కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు.వారి సేవలకు గుర్తుగా ఆయన జయంతిని జాతీయ విద్యా దినోత్సవంగా, మైనారిటీ సంక్షేమ దినోత్సవంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. దేశంలో ఆధునిక విద్యావ్యవస్థకు పునాదివేశారన్నారు. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ), ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ)లు ఏర్పాటు చేయించారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్వినీ తానాజీ వాకడే, మైనారిటీ సంక్షేమ అధికామైనారిటీ సంక్షేమ అధికారి, డీఆర్ఓ బి వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు, మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

## కొత్త చెరువు ఆవరణ శుభ్రంగా ఉండాలి

డంప్ యార్డులో తడి, పొడి చెత్త వేరు చేయాలి
అవసరమైన యంత్రాలు, పరికరాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి
అన్ని అమ్మకాలు రైతు బజార్లో జరగాలి
ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్



మేకార్తి దినపత్రిక నవంబర్ 13

సిరిసిల్ల పట్టణంలోని కొత్త చెరువు ఆవరణ శుభ్రంగా ఉండాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని కొత్త చెరువును ఇంచార్జి కలెక్టర్ బుధవారం పరిశీలించారు. చెరువు కట్ట పైకి వెళ్లి, పరిసరాలు సందర్శించి, అధికారులకు పలు సూచనలు చేశారు. చెరువు పరిసరాలు మొత్తం శుభ్రం చేయాలని, చెత్తాచెదారం, చెట్లు తొలగించాలని సూచించారు. ఇక్కడ అవసరమైన యంత్రాలు, సామగ్రిపై ప్రతిపాదనలు పంపాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. పట్టణ ప్రజలు పూర్తి స్థాయిలో వినియోగించుకునేలా తీర్చిదిద్దాలని సూచించారు.

### నిర్వహణ సక్రమంగా చేపట్టాలి

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రగుడు వద్ద ఉన్న డంపింగ్ యార్డ్ ను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సందర్శించారు. తడి, పొడి చెత్త వేరు చేసే విధానం, ఆవరణ పరిసరాలు పరిశీలించారు. నిర్వహణ సక్రమంగా చేపట్టాలని అన్నారు. కంపోస్ట్ షెడ్ ను పరిశీలించి కంపోస్ట్ తయారీ వివరాలను ఆరా తీశారు. డంపింగ్ యార్డుకు కావాల్సిన యంత్రాలు, పరికరాలకు ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు.

### రైతు బజార్ లోనే విక్రయాలు చేయాలి

సిరిసిల్ల పట్టణంలోని రైతు బజార్ లో చికెన్, మటన్, చేపలు, కూరగాయల విక్రయాలు పూర్తి స్థాయిలో ఇక్కడే చేసేలా ఏర్పాట్లు చేయాలని ఇంచార్జి కలెక్టర్ ఆదేశించారు. రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన కూరగాయల షెడ్ ను పరిశీలించారు. స్లాటర్ హౌస్ నిర్మించి, చికెన్, మటన్, చేపలు విక్రయాల పూర్తి స్థాయిలో చేసేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు.

పరిశీలనలో సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపారెడ్డి, సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, డీవీహెచ్ఓ రవీందర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ మహేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు.

మేకార్తి దినపత్రిక నవంబర్ 13



జుక్కల్ మండలం మైభాపుర్ గ్రామంలో రూ.20 లక్షల నిధులతో గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు మరియు జుక్కల్ మండలం బిజ్జల్వాడి గ్రామంలో రూ. 29 లక్షల నిధులతో ప్రభుత్వ పాఠశాల భవన నిర్మాణానికి జుక్కల్ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు గారు శంకుస్థాపనలు చేశారు..నియోజకవర్గంలో అభివృద్ధికి సంబంధించిన పనులను వేగవంతం చేయడానికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే గారు తెలిపారు..జుక్కల్ నియోజకవర్గంలో అన్ని గ్రామాలకు రోడ్లు, డ్రైనేజి వ్యవస్థ, త్రాగునీరు వంటి మొదలగు మౌలిక సదుపాయాలను కల్పించడమే గాక విద్యా వైద్య వ్యవస్థలను మెరుగుపరుస్తానని చెప్పారు..గత పదిహేనేళ్లుగా ఎమ్మెల్యేగా పనిచేసిన హన్మంత్ షిండే నియోజకవర్గాన్ని ఏ మాత్రం అభివృద్ధి చేయలేదని విమర్శించారు..

## ప్రభుత్వ జీతం ప్రైవేట్ పని కి అంకితం

- ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తున్న
- ఆర్మూర్ హెచ్ పి గ్యాస్ నరేందర్...

మేకార్తి దినపత్రిక నవంబర్ 13






ఆర్మూర్ పట్టణ కేంద్రంలో హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీగా కొనసాగుతూ ప్రభుత్వ టీచర్గా ప్రైమరీ స్కూల్లో పనిచేస్తున్నటువంటి నరేందర్ చేస్తున్న విధానం ఆలోచించాలని కోరుతున్నాను ప్రభుత్వ జీతం తీసుకుంటూ ప్రైవేటు పనిని కొనసాగిస్తున్న ఆయనపై సబ్ కలెక్టర్ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు సిలిండర్లను బ్లాక్లో అమ్ముకుంటూ తిరిగి ఏజెన్సీగా పనిచేస్తూ కుకునూరు ప్రైమరీ స్కూల్లో విద్యాబోధన ఎలా చేస్తున్నాడని ప్రజలు అడుగుతున్నారు ప్రభుత్వ నిబంధనలకు తూర్పు పొడుస్తూ ప్రభుత్వ జీతాన్ని తీసుకుంటూ పిల్లలకు పాఠాలు నేర్పించవలసిన బోధకులే ఒక దిక్కు ప్రైవేటు పనిని చేసుకుంటూ స్కూల్ కి రాకుండా విధులు నిర్వహిస్తున్నానని దమ్మిని ప్రయోగిస్తున్నటువంటి దృశ్యాన్ని చేస్తున్నారు

## ఈనెల 19న మహిళా సంఘాలకు చీరలు పంపిణీ

మేకార్తి దినపత్రిక నవంబర్ 13



తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని మహిళా సంఘాల సభ్యులకు శుభవార్త చెప్పింది, ఈనెల 19న మహిళలకు చీరలు పంపిణీ చెయ్యనున్నట్లు తెలిపింది, దసరా ముందు నుండి మహిళలకు చీరలను పంపిణీ చేస్తామని ప్రకటించిన సంగతి పాఠకులకు తెలిసిందే. దసరా పండుగ నుంచి ఈ చీరల పంపిణీపై అనేక వార్తలు వస్తున్నాయి. బతుకమ్మ పండుగకే చీరల పంపిణీ చేస్తామని ప్రకటించారు.

అయితే అప్పుడు కేవలం కొన్ని ప్రాంతాల్లోనే ఈ చీరలను పంపిణీ చేశారు.

చాలా మందికి చీరలు పంపిణీ చేయలేదు.

ఈక్రమంలో మంత్రి సీతక్కతో సహా పలువురు అధికారులు కూడా ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీపై అనేక పర్యాయాలు ప్రకటన చేశారు. ఈక్రమంలో తాజాగా రాజన్న సిరిసిల్లా జిల్లా ఇన్ఛార్జి కలెక్టర్ గరిమా అగర్వాల్ ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీపై కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలోని మహిళా సంఘాల సభ్యులందరికీ పంపిణీ చేసేందుకు ఇందిరా మహిళా శక్తి చీరలు సిద్ధమవుతున్నాయని ఆమె ప్రకటించారు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఈ నెల 19న 65 లక్షల మంది మహిళా సంఘాల సభ్యులకు చీరల పంపిణీకి రంగం సిద్ధమై నట్లు ఆమె తెలిపింది... ఇప్పటికే 4.10 కోట్ల మీటర్ల సేకరణ జరిగిందని వారంలో ఉత్పత్తి పూర్తవుతుందని జిల్లా అధికారులు తెలిపారు.

# విశాఖ అభివృద్ధికి నేవీ సహకరించాలి: సీఎం చంద్రబాబు

- సీఎం చంద్రబాబుతో ఈస్ట్రన్ నావల్ కమాండ్ చీఫ్ వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా భేటీ
- విశాఖ అభివృద్ధి, రక్షణ రంగ పరిశ్రమలపై ప్రధానంగా చర్చ
- రాష్ట్రానికి డిఫెన్స్ కంపెనీలు, స్టార్టప్‌లను ఆహ్వానించాలని నిర్ణయం
- నాలెడ్జ్, టూరిజం హబ్‌గా విశాఖ.. నావీ సహకారం కోరిన సీఎం
- నేవీ ప్రాజెక్టులకు అవసరమైన భూమి ఇస్తామని చంద్రబాబు హామీ

మేకార్తి దినపత్రిక నవంబర్ 13 ప్రతినిధి

సీఎం చంద్రబాబుతో తూర్పు నౌకాదళ కమాండింగ్-ఇన్-చీఫ్, వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా భేటీ అయ్యారు. విశాఖలో జరుగుతున్న సీఐఐ భాగస్వామ్య సదస్సులో పాల్గొనేందుకు వచ్చిన సీఎంను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి, ముఖ్యంగా విశాఖ భవిష్యత్ ప్రణాళికల్లో నేవీ భాగస్వామ్యంపై ఇరువురి మధ్య కీలక చర్చ జరిగింది. ఈ సమావేశంలో వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా తూర్పు నౌకాదళ కార్యకలాపాలను ముఖ్యమంత్రికి వివరించారు. 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్యాలకు అనుగుణంగా రక్షణ రంగంలో సేవలు అందించే కంపెనీలు, స్టార్టప్‌లను రాష్ట్రానికి ఆహ్వానించే అంశంపై ఇద్దరూ చర్చించారు. స్వదేశీ నౌకా నిర్మాణం, సాంకేతికత అభివృద్ధికి తమ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. నేవీ నిర్వహించే ఫ్లీట్ రివ్యూలకు ప్రజల నుంచి వస్తున్న అద్భుతమైన స్పందన



గురించి కూడా ప్రస్తావనకు వచ్చింది. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ... "విశాఖ నగరం భవిష్యత్తులో అనేక అవకాశాలకు, ప్రతిష్ఠాత్మక సంస్థలకు కేంద్రంగా మారబోతోంది. ఇది ఫ్యూచర్ సిటీగా రూపుదిద్దుకుంటోంది. ఈ ప్రయాణంలో రాష్ట్ర ప్రభుత్వం, నౌకాదళం కలిసి పనిచేయాలి" అని అన్నారు. విశాఖను కేవలం నాలెడ్జ్ ఎకానమీ కేంద్రంగానే కాకుండా, అత్యుత్తమ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కూడా ప్రణాళికలు అమలు చేస్తున్నామని, దీనికి తూర్పు నౌకాదళం సహకారం అందించాలని కోరారు. "నేవీ అంటే కేవలం యుద్ధ శక్తి మాత్రమే కాదు. వారి విజ్ఞానాన్ని, నైపుణ్యాలను ప్రజలకు, ముఖ్యంగా యువతకు చేరువ చేయాలి. నేవీ మ్యూజియం వంటివి ఏర్పాటు చేయడం ద్వారా యువతకు రక్షణ రంగంపై అవగాహన పెరిగి, స్ఫూర్తి పొందుతారు" అని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఏపీ యువత రక్షణ రంగంలో చేరేందుకు చూపిస్తున్న ఆసక్తి సంతోషాన్ని కలిగిస్తోందని ఆయన అన్నారు. నౌకాదళం చేపట్టే వివిధ ప్రాజెక్టులు, ఇతర కార్యకలాపాలకు అవసరమైన భూమిని కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లాకు సీఎం హామీ ఇచ్చారు.

# మానవతా దృక్పథంతో పెంటమ్మ అంత్యక్రియలు

మేకార్తి దినపత్రిక నవంబర్ 13

మానవ విలువలకు నిర్వచనం ఇందిరా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు. రామంతాపూర్ ఇంద్ర నగర్ మార్కండేయ ఆలయం వద్ద ఒంటరిగా నివసించే పెంటమ్మ(55) అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఇందిరా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జక్రియ అతని మిత్ర బృందంతో కలిసి ఇందిరా నగర్ కాలనీ వాసుల ఆర్థిక సహాయంతో అంత్యక్రియలను స్థానిక రాజేంద్ర నగర్ కాలనీ హిందూ స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారం నిర్వహించి మానవత్వం చాటుకున్నారు. కాలనీ వాసులు, జక్రియ చొరవ తీసుకుని తమ మానవతా దృక్పథం చాటుకున్నారు. ఈ సందర్భం కాలనీ వాసులు మాట్లాడుతూ.. పెంటమ్మ అంత్యక్రియలకు సేకరించిన విరాళాలు ఆమె అంత్యక్రియ కోసం వెచ్చించి, మిగిలిన మొత్తం పెంటమ్మ పేరు పై పేదలకు అన్నదానం చేయాలని నిర్ణయించారు. అకాల మరణం చెందిన క్రీ.శే. పెంటమ్మ అనదాకాదంటూ ఆమెకు అన్ని తామేనని ముందు ఉండి ఆమెకు ఆత్మ శాంతి చేకూరేలా భగవంతుడిని ప్రార్థిస్తూనామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రముఖులు జక్రియ, ఆపిల్ శ్రీను, సాజన్, మున్నా, సత్యనారాయణ, ప్రేమ్, బొడ్డుపల్లి శ్రీనివాస్, దీపక్, అక్తర్ బేగం, అలాగే భారీగా మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపై బైఠాయించిన అశ్వారావుపేట ప్రజలు

- దుబ్బ మింగ లేక పోతున్నాము కరుణించండి
- పత్తా లేని ప్రభుత్వ అధికారులు

మేకార్తి దినపత్రిక నవంబర్ 13

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట పట్టణ కేంద్రంలో రెండు సంవత్సరాలుగా జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేయక పోవడంతో రోడ్లపై నుంచి లేస్తున్న దుమ్ము, ధూళి భరించలేకపోతున్నామంటూ బుధవారం మధ్యాహ్నం అశ్వారావుపేట ప్రజలు



రోడ్డుకి అడ్డంగా డ్రమ్ములను పెట్టి రోడ్డుపై బైఠాయించారు. దీంతో ఖమ్మం- రాజమండ్రి ప్రధాన రహదారిపై వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడి పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోయాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ఆందోళన దిగిన వారితో మాట్లాడారు. సుమారు రెండు సంవత్సరాలుగా రోడ్డు విస్తరణ పనులను పూర్తి చేయకుండా కాలయాపన చేస్తుండడంతో తమ బ్రతుకులు దుమ్ము కొట్టుకు పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు ఇదిగో అదిగో అంటూ ఏళ్ళు గడుపుతున్నారు. గానీ పనులు మాత్రం పూర్తి కావడం లేదని స్థానికులు వాపోయారు. తినే అన్నంలో కూడా మట్టి పడుతుందని, రోజు కేజీల కొద్దీ దుమ్ము ఎత్తి బయట పోస్తూ ప్రత్యక్ష నరకం అనుభవిస్తున్నామని ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్ల పనులు పూర్తి చేస్తామని సంబంధిత ఉన్నత అధికారులు హామీ ఇస్తేనే కానీ, ఆందోళన విరమించేది లేదంటూ తేల్చి చెప్పారు. దీంతో ఎస్ఐ అఖిల, ఆర్ అండ్ బి డీఈఈ తో ఫోన్లో మాట్లాడారు. వారం రోజుల్లో రోడ్లపై తారు వేస్తామని ఆయన హామీ ఇచ్చారు. తాత్కాలికంగా ఆందోళన విరమిస్తున్నామని, హామీ నెరవేర్చని పక్షంలో తిరిగి ఆందోళనకు దిగుతామని స్థానికులు తెలిపారు.

# రూ.50 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ చిక్కిన ములుగు ఎస్సై, కానిస్టేబుల్

మేకార్తి దినపత్రిక నవంబర్ 13

తెలంగాణ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూం ఇళ్లలో అక్రమంగా కబ్జా చేసిన కేసులో న్యాయం చేయాలంటే లంచం ఇవ్వాలని డిమాండ్ చేసిన ములుగు పోలీస్ స్టేషన్ ఎస్సై, కానిస్టేబుల్ ఏసీబీ వలలో చిక్కారు. బుధవారం ములుగు పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న ఎస్సై విజయ్‌కుమార్, కానిస్టేబుల్ రాజులు బాధితులపై ఒత్తిడి తెచ్చి లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలు. ప్రభుత్వ డబుల్ బెడ్‌రూం ఇల్లుపై ఇతరులు అక్రమంగా కబ్జా చేయడంతో బాధితులు కోర్టును ఆశ్రయించగా, కోర్టు వారి పక్షాన ఆదేశాలు జారీ చేసింది. ఆ ఆదేశాల కాపీని ఎస్సై విజయ్‌కుమార్‌కు అందజేసి న్యాయం చేయమని బాధితులు కోరారు. అయితే, ఆ ఇంటిని అప్పగించాలంటే రూ.1 లక్ష లంచం ఇవ్వాలని ఎస్సై డిమాండ్ చేశాడు. బాధితులు ఆ మొత్తం ఇవ్వలేకపోవడంతో రూ.50,000కు ఒప్పుకున్న అనంతరం వెంటనే ఏసీబీ అధికారులను సంప్రదించారు. ఏసీబీ ఏర్పాటు చేసిన ఉచ్చులో మంగళవారం సాయంత్రం కానిస్టేబుల్ రాజు బాధితుల నుంచి రూ.50,000 లంచం తీసుకుంటున్న సమయంలో రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. తదుపరి




విచారణ అనంతరం ఎస్సై విజయ్‌కుమార్, కానిస్టేబుల్ రాజులపై కేసు నమోదు చేసి రిమాండుకు తరలించినట్లు ఏసీబీ డీఎస్పీ సుదర్శన్ తెలిపారు.

# యువ రైతులకు వ్యవసాయ కళాశాలలో శిక్షణ

మేకార్తి దినపత్రిక నవంబర్ 13

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట పట్టణ కేంద్రం నాణ్యమైన దిగుబడులు సాధించాలంటే యువత వ్యవసాయ రంగంపై దృష్టి సారించాలని వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా. జే హేమంత్ కుమార్ సూచించారు. ఈఎఫ్ఐసిఓఆర్ సంస్థ ఆధ్వర్యంలో యువ రైతులకు శిక్షణ నిర్వహించారు. 33 మంది రైతులు కళాశాలను సందర్శించి, పుట్టగొడుగుల పెంపకం, జీవ ఎరువులు, ప్రయోగ పంటల సాగు పై తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని డా. నీలిమ, బి. దీపక్ రెడ్డి సమన్వయం చేశారు. ఈ కార్యక్రమంలో యువ రైతులతో కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# వేములవాడ రాజన్న ఆలయాన్ని మూసివేయడం సరికాదు

- భగవంతునికి భక్తున్ని దూరం చేయడం ఎందుకు
- భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు

మేకార్తి దినపత్రిక నవంబర్ 13



వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని ఎలాంటి ముందస్తు ప్రకటన లేకుండా ఆలయాన్ని మూసివేయడం సరికాదని భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, రామకోటి రామరాజు బుధవారం ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అభివృద్ధి పనుల నెపంతో ఈ పవిత్రమైన కార్తీక మాసంలో ఆలయాన్ని బంద్ చేయడం అన్నది భగవంతునికి భక్తున్ని దూరం చేయడమేనని తెలిపారు. భక్తుల విశ్వాసాలను దెబ్బతినే విధంగా అధికారులు చర్యలు తీసుకోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు

# సమాజ సేవకు సిద్ధం - శ్రీరామ ఫౌండేషన్



మేకార్తి దినపత్రిక నవంబర్ 13

సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామానికి చెందిన కొంత మంది శ్రీరామ ఫౌండేషన్ అనే సంస్థ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గజ్వేల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీరామ ఫౌండేషన్ చైర్మన్. బోయిని రామచంద్రం మాట్లాడుతూ సమాజానికి మా వంతు సేవ చేయాలని లక్ష్యంతో మిత్రులం కలిసి శ్రీరామ ఫౌండేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని, నిరుపేదలకు విద్యార్థులకు యువతకు మా వంతు సహాయ సహకారాలు అందజేయడం జరుగుతుందని రాబోయే కాలంలో సమాజానికి మా వంతు వివిధ రకాల సేవలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు ఈ కార్యక్రమంలో శ్రీరామ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి చాడ రాజిరెడ్డి, ఉపాధ్యక్షులు శనిగారి రాజ్ కుమార్, శిగుళ్ళ మల్లేశం, కోశాధికారి నరేష్ ముఖ్య సలహాదారులు మల్లికార్జున్,ఆంజనేయులు, డాక్టర్ కనకరాజు,సభ్యులు ఆకుల ప్రభాకర్,రవీందర్ రెడ్డి,ప్రభు,బాలరాజు గౌడ్,రాజు,ఎల్లం,సాయి,విష్ణు,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరం పై పోలీసుల దాడి పట్టుబడిన : ఆరుగురు పేకాట రాయుళ్లు

మేకార్తి దినపత్రిక నవంబర్ 13



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం పాపిడిగూడెం గ్రామ శివారులోని పామాయిల్ తోటలో పేకాట స్థావరంపై ఎస్సై యయాతి రాజు సిబ్బందితో దాడి చేశారు. పేకాట ఆడుతున్న ఆరుగురిని పట్టుకొని స్టేషన్ కు తరలించారు. వారి నుంచి రూ. 36580/- నగదు, మూడు బైకులు, ఆరు ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఎన్నిసార్లు హెచ్చరించినా వీరు మారడం లేదని ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని ఎస్సై యయాతి రాజు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.


# అక్రమంగా తరలిస్తున్న 340 క్వింటాల పిడిఎస్ బియ్యాన్ని పట్టుకున్న టాస్క్ ఫోర్స్ అధికారులు..




మేకార్తి దినపత్రిక నవంబర్ 13

సంగారెడ్డి జిల్లా పాషా మైలారం నుండి మహారాష్ట్ర నాందేడ్ కు 340 క్వింటాళ్ల ప్రభుత్వ బియ్యాన్ని అక్రమంగా తరలించే క్రమంలో టాస్క్‌ఫోర్స్ అధికారులైన డీఎస్పీ రమేశ్ రెడ్డి, ఇన్స్పెక్టర్లు నరసింహులు, అజయ్, సాయి కుమార్ లు నమ్మదగిన సమాచారం మేరకు వాహనాన్ని వెంటాడి తూప్రాన్ లోని బైపాస్ లో పట్టుకొని సీజ్ చేయడం జరిగింది. పట్టుకున్న వాహనాన్ని తూప్రాన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉంచారు. అనంతరం తూప్రాన్ లోని పౌర సరఫరాల గోదాములలో వీటిని భద్రం చేయడం జరిగిందని రాష్ట్ర సివిల్ సప్లై డి.ఎస్.పి. రమేష్ రెడ్డి అన్నారు. డ్రైవర్, క్లీనర్ అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేశామన్నారు. ఇందులో సివిల్ సప్లై జిల్లా ఇన్స్పెక్టర్లు నరసింహులు, ఇన్స్పెక్టర్ అజయ్, సాయి కుమారులు ఉన్నారు.

# కొదమసింహం రీరిలీజ్



చిరంజీవి కథానాయకుడిగా నటించిన కౌబాయ్ చిత్రం 'కొదమసింహం' (1990) చక్కటి ప్రేక్షకాదరణ సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. కె.మురళీమోహన రావు దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో రాధ, సోనం, వాణీవిశ్వనాథ్ కథానాయికలుగా నటించారు. 1990 ఆగస్ట్9న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకొచ్చింది. ప్రస్తుతం రీరిలీజ్‌ల ట్రెండ్ నడుస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో 'కొదమసింహం' చిత్రాన్ని ఈ నెల 21న రీరిలీజ్ చేస్తున్నారు. 4కేలో కన్వర్షన్ చేసి, డిజిటల్ సౌండింగ్‌తో ముస్తాబుచేసిన సరికొత్త వెర్షన్ ట్రైలర్‌ను బుధవారం చిరంజీవి సోషల్‌మీడియా ద్వారా విడుదల చేశారు. మెగాస్టార్ చిరంజీవి వింటేజ్ స్వాగ్, అదిరిపోయే డ్యాన్స్‌తో ఈ సినిమా మరలా ప్రేక్షకుల్ని మెప్పిస్తుందని రమా ఫిలింస్ నిర్మాత కైకాల నాగేశ్వరరావు తెలిపారు.




# మందాకినిగా ప్రియాంకచోప్రా

మహేష్‌బాబు కథానాయకుడిగా రాజమౌళి దర్శకత్వంలో రూపొందుతున్న గ్లోబల్ యాక్షన్ అడ్వెంచర్‌కు సంబంధించిన భారీ ఈవెంట్ ఈ నెల 15న హైదరాబాద్‌లో జరుగబోతున్న విషయం తెలిసిందే. 'గ్లోబ్‌ట్రాటర్' (ప్రపంచ విహారి) హ్యాష్‌ట్యాగ్‌తో దర్శకుడు రాజమౌళి ఈ సినిమా ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఓవైపు ఈ నెల 15న జరిగే ఈవెంట్ కోసం అభిమానులు ఆతృతగా ఎదురుచూస్తున్నారు. అదే వేదికపై చిత్ర టైటిల్‌తో పాటు ఫస్ట్‌గ్లింప్స్‌ను విడుదల చేస్తారని సమాచారం. ఈలోగా రాజమౌళి సడెన్ సర్‌ప్రైజ్‌లతో ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారు. బుధవారం చిత్ర కథానాయిక ప్రియాంకచోప్రా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను రాజమౌళి తన సోషల్‌మీడియా ద్వారా పంచుకున్నారు. ఇందులో ప్రియాంకచోప్రా మందాకిని పాత్రలో కనిపించనుంది. 'విశ్వవేదికపై భారతీయ సినిమా ఘనతను చాటిన మన దేశీ గర్ల్ ప్రియాంకచోప్రా ఈ సినిమాలో ధైర్యసాహసాలు మూర్తీభవించిన మందానికి పాత్రలో కనిపించనుంది' అంటూ రాజమౌళి తన ఎక్స్ ఖాతాలో పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ పోస్టర్ సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. 'యస్‌యస్‌ఎమ్‌బీ29' వర్కింగ్‌టైటిల్‌తో రూపొందుతున్న ఈ చిత్రానికి 'వారణాసి' అనే టైటిల్‌ను ఖరారు చేస్తారని ప్రచారం జరుగుతున్నది. 'గ్లోబ్‌ట్రాటర్' అనే పేరు కూడా పెట్టే అవకాశం ఉందని అంటున్నారు. ఈ నెల 15న జరిగే ఈవెంట్‌లో సినిమా కథాంశంతో పాటు అనేక ఆసక్తికరమైన విషయాలను వెల్లడించబోతున్నారు.

# హీరో అభిమాని



హీరో రామ్ నటిస్తున్న తాజా చిత్రం 'ఆంధ్రా కింగ్ తాలూకా' ఈ నెల 28న ప్రేక్షకుల ముందుకురానుంది. ఇందులో ఓ హీరో వీరాభిమాని పాత్రలో రామ్ కనిపించనున్నారు. మహేష్‌బాబు పి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్నది. భాగ్యశ్రీ బోర్సే కథానాయిక. కన్నడ అగ్ర నటుడు ఉపేంద్ర ఆన్‌స్క్రీన్ సూపర్‌స్టార్ పాత్రను పోషిస్తున్నారు. విడుదల తేదీ దగ్గరపడుతుండటంతో ప్రచారాన్ని వేగవంతం చేశారు. బుధవారం చిత్రంలోని నాలుగో పాటను బాలానగర్ విమల్ థియేటర్‌లో అభిమానుల సమక్షంలో రిలీజ్ చేశారు. అభిమానులు తమ అభిమాన స్టార్ల సినిమాలను సెలబ్రేట్ చేసుకునే సందర్భంలో ఈ పాటను తెరకెక్కించారు. సినిమాల పట్ల అభిమానుల ఇష్టం, ఫస్ట్‌డే ఫస్ట్‌షో చూడాలనే ఆతృతకు అద్దం పడుతూ ఈ పాట సాగింది. హీరో వీరాభిమాని పాత్రలో రామ్ తనదైన డ్యాన్స్, వైబ్‌తో అదరగొట్టాడు. అభిమానుల అంకితభావాన్ని ప్రజెంట్ చేసే గీతంగా ఈ పాట మెప్పించింది. రావు రమేష్, మురళీశర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ, వీటీవీ గణేష్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: వివేక్, మెర్విన్, ప్రొడక్షన్ డిజైనర్: అవినాష్ కొల్లా, నిర్మాతలు: నవీన్ యెర్నేని, వై.రవిశంకర్, కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: మహేష్‌బాబు పి.

'నా సామిరంగా' చిత్రంతో తెలుగులో ఎంట్రీ ఇచ్చింది కన్నడభామ అషికా రంగనాథ్. ప్రస్తుతం ఆమె చిరంజీవి 'విశ్వంభర', రవితేజ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' చిత్రాల్లో నటిస్తున్నది. తాజా సమాచారం ప్రకారం ఈ భామ హీరో తిరువీర్‌తో కలిసి ఓ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌లో నటిస్తున్నట్లు తెలిసింది. డ్యూడ్, డ్రాగన్ వంటి చిత్రాలకు మాటల రచయితగా పనిచేసిన కృష్ణ చేపూరి దర్శకుడిగా పరిచయమవుతున్న ఈ చిత్రాన్ని ఎస్‌కేఎన్ నిర్మిస్తున్నారని తెలిసింది. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ జరుగుతున్నదని, వైవిధ్యమైన కథతో రూపొందిస్తున్న ఫీల్‌గుడ్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్ ఇదని చెబుతున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడికానున్నాయి. ఇదిలావుండగా అషికా రంగనాథ్ నటించిన తాజా కన్నడ చిత్రం 'గత వైభవ' తెలుగులో 'గత వైభవం' పేరుతో ఈ నెల 14న ప్రేక్షకుల ముందుకు రాబోతున్నది.

# అషికా రంగనాథ్ కొత్త చిత్రం



# సీత ప్రయాణం కృష్ణతో..

రోజా భారతి, దినేష్, సుమంత్, అనుపమ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'సీత ప్రయాణం కృష్ణతో'. దేవేందర్ దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి డా?రాజీవ్, డా? రోజా భారతి నిర్మాతలు. ఈ నెల 14న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందర్భంగా మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఫీల్‌గుడ్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్ ఇదని, ఓ జంట ప్రేమప్రయాణంలోని అనుభూతులకు అద్దంపడుతుందని దర్శకుడు తెలిపారు. నేటి యువతను ఆకట్టుకునే లవ్‌స్టోరీ ఇదని నిర్మాతలు పేర్కొన్నారు. ఈ చిత్రానికి కెమెరా: రవీంద్ర, సంగీతం: శరవణ వాసుదేవన్, దర్శకత్వం: దేవేందర్.





# నాలుగోసారి?

మహేశ్‌తో రాజమౌళి చేస్తున్న సినిమా ఇప్పటికే వందరోజుల షూటింగ్ పూర్తి చేసుకున్నది. ఈ నెల 15న 'గ్లోబ్ ట్రాటర్' పేరుతో భారీ ఈవెంట్‌ను కూడా నిర్వహించనున్నారు. సినిమా టైటిల్ కూడా అదే అనుకుంటున్నారట. 2027లో సినిమా విడుదల కావొచ్చని ఓ అంచనా. ఇదిలావుంటే.. ఈ సినిమా తర్వాత రాజమౌళి ఏ హీరోతో పనిచేస్తారు? అనేది ఇప్పుడు ఫిల్మ్‌వర్గాల్లో ఆసక్తికరమైన చర్చగా మారింది. నెక్ట్స్ అల్లు అర్జున్‌తో రాజమౌళి సినిమా ఉంటుందని కూడా ఓ టాక్ నడుస్తుంది. అయితే.. తాజా సమాచారం ప్రకారం రాజమౌళి తర్వాత సినిమా ప్రభాస్‌తో ఉంటుందట. దీనికి సంబంధించిన కథ కూడా ఇప్పటికే సిద్ధంగా ఉందని తెలిసింది. ఆర్కా మీడియా అధినేతలకు 'బాహుబలి'కి ముందే రాజమౌళి రెండు కథలు చెప్పారట. అందులో ఒకటి 'బాహుబలి' కాగా, రెండోది బాక్సింగ్ నేపథ్యంతో సాగే కథ. 'బాహుబలి' బడ్జెట్ ఎక్కువ అనుకుంటే రెండో కథతో వెళదామన్నారట రాజమౌళి. కానీ అర్కా అధినేతలు 'బాహుబలి'కే ఓటు వేశారు. ఆ సినిమా విడుదలై ఇండియన్ రికార్డులను బ్రేక్ చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఆ రెండో కథ అలాగే సిద్ధంగా ఉంది. 'గ్లోబ్ ట్రాటర్' తర్వాత ఈ సినిమానే పట్టాలెక్కించాలని రాజమౌళి భావిస్తున్నారట. ఇప్పటికే ఆ కథ విన్న ప్రభాస్.. సినిమా చేసేందుకు సుముఖంగా ఉన్నారట. ఈ సినిమాపై క్లారిటీ రావాలంటే 'గ్లోబ్ ట్రాటర్' విడుదల కావాలి.

*PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.*
*RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com*